క్లుప్తంగా

నేడు సచివాలయ భవనాలు ప్రారంభం

జి.మాడుగుల: మండలంలో సొలభం పంచాయతీలో సచివాలయం-1 నూతన భవనాన్ని మంగళవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభిస్తారని ఉవ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కొయ్యూరు: మండలంలోని కంతారంలో సచివాలయ భవనాన్ని మంగళవారం ఉదయం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు ప్రకటనలో తెలిపారు. అనంతరం కొయ్యూరులో నిర్వహించే చేయూత సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొవాలని కోరారు.

ఏరియా ఆస్పత్రిలో డయాలిసిస్ సేవలు


డయాలిసిస్ సెంటర్‌లో రోగులు

రంపచోడవరం: స్థానిక ఏరియా ఆస్పత్రి ఆవరణలోని అపోలో డయాలిసిస్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ కేంద్రం సేవలను కిడ్నీ రోగులు వినియోగించుకోవాలన్నారు. రోగుల్లో హిమోగ్లోబిన్ పెంచేందుకు అందజేసే ఇంజక్షన్‌ను ఉచితంగా అందజేస్తున్నట్టు చెప్పారు. అనుభవజ్ఞులయిన సిబ్బందితో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. ఏజెన్సీ ఏడు మండలాలో కిడ్నీ రోగులు డయాలసిస్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సెంటర్ మేనేజర్ కుమార్ మనీష్ చెప్పారు. వరల్డ్ కిడ్నీ డేను ఈ నెల 14న పురస్కరించుకుని స్థానిక పాఠశాలల్లో కిడ్నీ అవశ్యకత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మి చెప్పారు. రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం


కర్రిముఖిపుట్టులో జరుగుతున్న డ్రైనేజీ పనులు

ముంచంగిపుట్టు: మండలంలోని కర్రిముఖి పుట్టు పంచాయతీ కేంద్రంలో సోమవారం డ్రైనేజీ పనులను సచివాలయం కన్వీనర్ రాంప్రసాద్, మండల పార్టీ నేత అర్జున్‌లు ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధులు రూ.5లక్షలతో కేటాయించడంపై జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఏళ్ల తరబడి ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు


సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో జయసాగర్

జి.మాడుగుల: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం గ్రామీణ నీటి సరఫర, పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్-2024ని ఎంపీడీవో ఆర్ లోహిత్ జయసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం మే 7వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం బోరు మరమ్మతులను సంబంధిత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చేయించుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్, పీఆర్ ఏఈ మాణిక్యం, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, బోర్ మెకానిక్‌లు బాలు, రవి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోగా రాంబాబు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఇన్‌చార్జ్ ఎంఈవో-1 గా ఎల్. రాంబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం కొయ్యూరు ఎంఈఓగా పనిచేస్తు ఇక్కడకు డిప్యూటేషన్‌పై వచ్చారు.


మత్స్యపురంలో రచ్చబండ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం


పారికలు గ్రామంలో పర్యటిస్తున్న ఎంపీపీ కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు


గడుతూరులో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు


గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ జానకమ్మ తదితరులు

వైఎస్సార్‌సీపీ విజయమే మనందరి లక్ష్యం


గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తున్న పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు

చింతపల్లిరూరల్: పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలో చౌడుపల్లి పంచాయతీ పరిధిలో వామగెడ్డకొత్తూరు, చవటపాడు, పెండ్లిమామిడి, టేకులవీధి, ఈదులబయలు, చౌడుపల్లి, గ్రామాల్లో ఆయన సోమవారం పర్యటించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ పాలన, అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. ఏజెన్సీలో జరుగుతున్న అభివృద్ధిని, అందుతున్న సంక్షేమ పథకాల కోసం గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించిందన్నారు. ఈ సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల పార్టీ అధ్యక్షులు మోరి రవి, బొబ్బిలి లక్ష్మణ్, జేసీఎస్ కన్వీనర్ గణబాబు, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, సర్పంచ్ లలిత, జీకే వీధి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు మీనాకుమారి, నాయకులు దేముడు, కృష్ణ, బాబూరావు, సుధాకర్, మత్యలింగ పడాల్, గంగన్న పడాల్, బెన్నిబాబు ,సింహాచలం, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

హుకుంపేట: గిరిజన గ్రామలభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని కొట్నాపల్లి పంచాయతీ మత్స్యపురం గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.2లక్షల వ్యయంతో రచ్చబండ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామలభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులకు కార్యక్రమాలు చేపట్టిందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే జిల్లా పరిషత్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు రచ్చబండ, తాగునీటి పథకాలతో పాటు పలురకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, సర్పంచ్ కాకరి బొంజుబాబు, మాజీ వైస్ ఎంపీపీ బత్తిరి రవిప్రసాద్, నాయకులు సుబ్బారావు, రాజరావు, శ్రీను, సింహాచలం, ధర్మారావు, గురుమూర్తి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభలతో ప్రతిపక్షాల గుండెల్లో వణుకు

గూడెంకొత్తవీధి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సిద్ధం సభలకు లక్షలాదిగా హాజరవుతున్న జనప్రవాహాన్ని చూసి ప్రతిపక్షాల గుండెల్లో వణుకు పడుతుందని ఎంపీపీ బోయినకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. మండలంలోని రింతాడ పంచాయతీ పారికలు గ్రామంలో మేం సిద్ధం మాబూత్ సిద్ధం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా సమర్ధవంతంగా చేపట్టిన నాయకునిగా జగన్‌మోహన్ రెడ్డి పేరు తెచ్చుకున్నారన్నారు. అధికార వైఎస్సార్‌సీపీని ఢీకొనలేక ప్రతిపక్షాలన్నీ కలసి పొత్తుల పేరుతో ప్రజల వద్దకు వెళుతున్నారన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా మళ్లీ రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రిగా మరోసారి జగన్ ప్రమాణం చేస్తారని స్పష్టం చేశారు. రింతాడ సర్పంచ్ లక్ష్మి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, పీఏసీఎస్ అధ్యక్షుడు అరుణ్, కన్వీనర్‌లు కృష్ణమూర్తి, వెంకటరావు, మూర్తి, రాంబాబు, కేశవ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో గడుతూరు పంచాయతీ కేంద్రంలోను, గెమ్మెలి పంచాయతీ కె.పెదబయలులో బూత్ కమిటీ సమావేశాన్ని సోమవారం వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు కోరారు. వంజరి పంచాయతీ గాలిపాడు కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కుమ్మరి ఛత్రపతి, వైస్ ప్రెసిడెంట్ చిన్నయ్య, నాయకులు రామారావు, బాలయ్యపడాల్, లక్ష్మినాయుడు, నారాయణ, సత్యనారాయణ, ప్రసాద్, అమర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలో బస్కి పంచాయతీ కుంటిరంగిని గ్రామంలో పార్టీ యువజన విభాగా జిల్లా అధ్యక్షుడు ఎల్.బి.కిరణ్‌కుమార్ పర్యటించారు. ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని సర్పంచ్ రమేష్ చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, నాయకులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొత్తభల్లుగుడ, లోతేరు పంచాయతీల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, నాయకులు శెట్టి అప్పాలు తదితరులు సోమవారం పర్యటించారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మత్స్యలింగంను గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం లోతేరు పంచాయతీ గానుకవల గ్రామాన్ని సందర్శించి, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన త్రినాథ్, సింహాద్రిల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైస్ ఎంపీపీ రామన్న, ఎంపీటీసీ సభ్యులు శత్రుగున్, రాంచందర్, నాయకులు గాసి, రామ్మూర్తి, పూర్ణ, సుంక్ర తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండలంలోని పోతంగి పంచాయతీ కేంద్రంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా జెడ్పీటీసీ సభ్యురాలు చటారి జానకమ్మ, నాయకులు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివారు గ్రామాలకు సైతం మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మత్స్యలింగంనకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బాకా ఈశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్యేశ్వరరావు, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనంద్, పంచాడి లలిత కుమారి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాంగి నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యులు వరహాలమ్మ, జెమ్మ, రామారావు, సర్పంచ్‌లు శారద, సుబ్బారావు, వెంకట రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కొండిబ, డముకు, దండబాడు, అనంతగిరిలో మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి పాల్గొన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారాలు చేశారు.. గుమ్మంతి గ్రామంలోని పినకోట సర్పంచ్ గణేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు అప్పారావు, పెంటమ్మ, సింహాద్రి, రాములమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అశోక్, తౌటినాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యానారాయణ, గంగరాజు, చిన్నయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


గ్రామాల్లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శెట్టినీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి తదితరులు


కుంటిరంగినిలో పర్యటిస్తున్న నాయకులు


గ్రామంలో పర్యటిస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

అరకు సమన్వయకర్త రేగం మత్స్యలింగం


బాధిత కుటుంబాలకు నగదు ఇస్తున్న అరకు సమన్వయకర్త మత్స్యలింగం, అరకు పార్టీ పరిశీలకురాలు హైమావతి

అరకులోయ రూరల్: రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని అరకు సమన్వయకర్త రేగం మత్స్యలింగం చెప్పారు. ఇటీవల మాదల పంచాయతీ గంజాయిగుడ జంక్షన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లోతేరు పంచాయతీ గానుకవలస గ్రామానికి చెందిన మృతులు గుబాయి భార్గవ్, త్రినాథ్, సింహాద్రి, చినలబుడు గ్రామానికి చెందిన గొల్లోరి హరి, గొల్లోరి అమలకాంత్‌ల కుటుంబాలను అరకు సమన్వయకర్త మత్స్యలింగం, అరకు పార్టీ పరిశీలకురాలు శోభ హైమావతి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మత్స్యలింగం తన సొంత నిధుల నుంచి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పును బాధిత అయిదు కుటుంబాలకు ఆర్థికసాయమందించారు. మరో వ్యక్తి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ కోమాలో పెదవలస గ్రామనికి చెందిన కొంతెరి మోహన్ కుటుంబానికి కూడా రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ రాయితీలు సకాలంలో అందేలా కృషి చేస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్ కళావతి, నాయకులు శెట్టి అప్పాలు, శ్రీరాం, కొండలరావు, గాసి తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగ: త్రుటిలో తప్పిన ప్రమాదం


రాజవొమ్మంగిలో ప్రధాన లైన్‌పై నుంచి తెగిపడిన విద్యుత్ వైరు

రాజవొమ్మంగి: స్థానిక అల్లూరి కూడలి వద్ద ప్రధాన లైన్‌కు చెందిన విద్యుత్ వైర్ సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ప్రధాన రహదారిపై తెగిపడడంతో కలకలం రేగింది. స్తంభంపై మంటలు వచ్చి వెంటనే విద్యుత్ తీగ తెగిపడింది. స్థానికులు అప్రమత్తమై వాహనాలను, మనుషులను అటు వైపు రాకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. విషయాన్ని విద్యుత్ శాఖ కార్యాలయానికి తెలియజేయడంతో సిబ్బంది సరఫరా నిలిపివేసి వైర్ తొలగించారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరుగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకొన్నారు.

పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం


ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ


రాపలో గిరిజనులకు పట్టాలు అందజేస్తున్న సర్పంచ్ దేవుడమ్మ, ఎంపీటీసీ నాగలక్ష్మి

రాజవొమ్మంగి: ప్రతి పేదవాని సంక్షేమం, గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద సోమవారం ఆమె స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద 17 కుటుంబాలకు రిజిస్ట్రేషన్ పూర్తయిన ఇంటి స్థలం డాక్యుమెంట్లను ఆమె పంపిణీ చేసి, మాట్లాడారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ 58 నెలల పాలనలో పలు పథకాలు అమలు చేశారని చెప్పారు. వైస్ ఎంపీపీ జర్రా రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, నేతలు వెంకటేష్‌రాజు, జర్రా జాన్‌బాబు, వీరబాబు పాల్గొన్నారు.

హుకుంపేట: రాప సచివాలయ కేంద్రంలో రాప, కోటగరువు, గంపలపడప, సైరపాలం తదితర గ్రామాల్లో గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన రీసర్వే పట్టాలను సర్పంచ్ కొప్పుల దేవుడమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కోరాబు నాగలక్ష్మి సోమవారం అందజేశారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం ద్వారా 167 మందికి పట్టాలు పంపిణీ చేశారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం


కొయ్యూరులో మాట్లాడుతున్న సీడీపీవో విజయకుమారి


మారేడుమిల్లిలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యనారాయణమ్మ

కొయ్యూరు: పౌష్టికాహారంతో కలిగే ప్రయోజనాలపై అంగన్‌వాడీ వర్కర్లు బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించాలని సీడీపీవో విజయకుమారి కోరారు. ఆమె గిరిజన భవన్‌లో సోమవారం వర్కర్లతో ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 24 వరకు పౌష్టికాహార పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార పదార్థాలు పప్పులు, పండ్లు, తృణధాన్యాలు, ఆకు కూరలను ప్రదర్శించి, వాటి ప్రాధాన్యతను వివరించారు. పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనతకు దూరంగా ఉండవచ్చన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 0-6 సంవత్సరాలు పిల్లలు, గర్భిణులు, బాలింతలు కిశోర బాలికలకు పోష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు ఈనెల 9 నుంచి 23వ తేది వరకు నిర్వహిస్తున్న పోషణ పక్వాడా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సత్యనారాయణమ్మ కోరారు. మండలంలోని దేవరపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 90 గ్రామాల్లో పోషణ పక్వాడా వారోత్సవాల్లో భాగంగా కమ్యూనిటీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రచారాలు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో యుక్త వయసు పిల్లలకు ఐరన్ మాత్రలు వేసి, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం చిరుధాన్యాల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు గురించి వివరించారు. సున్నంపాడు సర్పంచ్ వి.చిన్న లచ్చిరెడ్డి, పీసీహెచ్ సీత, కె.రవళి, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గుమ్మిరేవులలో ఆధార్ కేంద్రం ఏర్పాటు


గుమ్మిరేవులలో ఆధార్ సేవలను పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

సీలేరు: గుమ్మిరేవుల పంచాయతీలో ఆధార్ కేంద్రాన్ని ఎస్ఐ రామకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్‌కార్డుతో మొబైల్ అనుసంధానం, ఆధార్‌లోని వివరాల మార్పులు వంటి సేవలను పొందవచ్చన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆధార్ కేంద్రం ఏర్పాటుచేశామన్నారు. మూడు రోజులపాటు ఆధార్ కేంద్రం సేవలు పొందవచ్చన్నారు. దీంతో గ్రామస్తులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనతో ఆరోగ్య సమాజం


మాట్లాడుతున్న ఎంపీపీ కాక కామేశ్వరి

ఎటపాక: బాల్య వివాహాల నిర్మూలనతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని ఎంపీపీ కాక కామేశ్వరి, ఎటపాక సీడీపీవో విజయగౌరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలనపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. బాల్యవివాహల వలన శిశువుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసుల సహకారంతో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. ఎంఈవో బాలరాజు, వెలుగు ఏపీఎం, స్వామి, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ జయలక్ష్మి, ఆర్ఐ బాపిరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, మహిళా పోలీసులు, హోలీ స్పిరిట్ సంస్థ ప్రతినిధులు శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే

జి.మాడుగుల: స్థానిక గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చెట్టుపై నుంచి పడి గిరిజనుడికి గాయాలు

మారేడుమిల్లి: జీలుగు కల్లు కోసం చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడిన ఓ గిరిజనుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కుండాడ పంచాయతీ పరిధిలోని మల్లిసాల గ్రామానికి చెందిన పూసం వెంకటేశ్వర్లు దొర సోమవారం గ్రామ సమీపంలోని జీలుగు చెట్టు కల్లు తీయడానికి ఎక్కడా. ప్రమాదవశాత్తుపై నుంచి కింద రాయిపై పడడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతనిని మారేడుమిల్లి పీహెచ్‌సీకి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రంపచోవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల చొరవతో దేవాలయాలకు నిధులు


మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీపీ వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌ల చొరవతో మండలంలోని 32 హిందూ దేవాలయాలకు ఒక్కొక్కటి రూ.8 లక్షల చొప్పున, దాదాపు రూ. 2.56 కోట్ల నిధులు మంజూరైనట్టు మండల పార్టీ అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి వెల్లడించారు. వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కిర్రాబు, వాతంగి, లోదొడ్డి, జడ్డంగి, అమీనాబాద్, బూరగపల్లి, బోర్నగూడెం, తాళ్లపాలెం, రేవటిపాలెం, గొబ్బిలమడుగు, స్థానిక కమ్మరిపేట, మంగంపాడు,రాజవొమ్మంగి, కోసూరివారివీధి, దూసరపాము, కింద్ర, అమ్మిరేఖల తదితర గ్రామాల్లోని ఆలయాల నిర్మాణం కోసం భక్తులు కమిటీగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, బ్యాంకు ఖాతా తెరచి మూలధనంగా రూ. 2 లక్షలు సమకూర్చుకోవాలన్నారు. టీటీడీ మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.8 లక్షల నిధులు మంజూరు చేస్తుందన్నారు. మొత్తం రూ.10 లక్షలతో టీటీడీ ప్లానింగ్, డిజైన్, వాస్తు ప్రకారం ఆలయాన్ని నిర్మించుకోవాల్సి ఉంటుందన్నారు. నాయకులు వెంకటేష్‌రాజు, వీరబాబు, మూర్తి, జాన్‌బాబు, శివ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం పరిశీలన


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ రమేష్

పెదబయలు: ఏపీ గురుకుల రెసిడెన్సియల్ కళాశాలలో జరుగుతు న్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జి.మాడుగుల సీఐ ఎస్.రమేష్ సోమవారం పరిశీలించారు. విద్యార్థులకు తనిఖీ చేసి పరీక్ష గదుల్లోకి పంపించారు. ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు ఉపయోగించొద్దన్నారు. పరీక్ష కేంద్రంలో సదుపాయాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో పోలీసు బందోబస్తు నిర్వహించినట్టు చెప్పారు. ఆయన వెంట స్థానిక స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

వై.రామవరం: పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 22 మంది గర్భిణులకు సోమవారం ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో గైనకాలజిస్టు తబస్సుమ్ స్కానింగ్, రక్తపరీక్షలు జరిపారు. ముగ్గురు హైరిస్క్ గర్భిణులను గుర్తించి ఆస్పత్రిలో జాయిన్ చేశారు.